# మా పిల్లలను ప్రభుత్వ బడికే పంపుతాం

### నెర్మట గ్రామం ప్రజలు ఏకగ్రీవ తీర్మానం



**ప్రజాపక్షం/చండూరుః** మా గ్రామంలోని బడిఈడు పిల్లలను మా గ్రామంలోని ప్రభుత్వ బడి మాత్రమే పంపుతామని గ్రామ ప్రజలు శుక్రవారం నిర్ణయించుకున్నారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ ఆద్వర్యంలో సమావేశమైన గ్రామ ప్రజల నిర్ణయం మేరకు గ్రామ పంచాయితీ పాలక మండలి కూడా మన ఊరు పిల్లలను మన ఊరు బడిలోనే చదివిద్దాం అని ఏకగ్రీవ తీర్మాణం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నారపాక వసంత దనయ్య , ఉప సర్పంచ్ నందికొండ మమత వెంకటరమణారెడ్డి, పంచాయితీ కార్యదర్శి వెంకన్న, నారపాక దశరథ , ఓర్సు రోహిణి, దోమలపలలి బిక్షమయ్య, బుర్కల రాజ్ కుమార్ , బల్లం కవిత, బుర్కల వసంత, బండమీది వెంకటయ్య , జెరిపోతుల ధనుంజయ్య ఈరటి సైదులు తదితరులు పాల్గొన్నారు.


ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

శనివారం | 06 జూన్ , 2026 | పేజీలు : 06


## గ్లోబలైజేషన్‌లో చేనేత ఇక్కత్ ప్రాశస్త్యం,

# మార్కెటింగ్‌కు ఎగ్జిబిషన్లు ముఖ్యం

### ప్రభుత్వం రూ.1000 కోట్లతో చేనేత పథకాల రూపకల్పన

### ఐఐహెచ్ టి ద్వారా హ్యాండ్లూమ్ టెక్నాలజీలో శిక్షణ

### హ్యాండ్లూమ్ రంగం అంతర్జాతీయ పోటీనీ గెలిచేలా స్కిల్ యూనివర్సిటీ

### థ్రెడ్ పోచంపల్లి ఇక్కత్ వస్త్రాల ఎగ్జి-బిషన్, హైటెక్స్ హైదరాబాద్‌లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిలు





**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి** : గ్లోబలైజేషన్‌లో చేనేత ఇక్కత్ ప్రాశస్త్యం, వస్త్రాలను మార్కెటింగ్ విస్తృతంగా చేయాలంటేథ్రెడ్ పోచంపల్లి చేనేత ప్రదర్శన లాంటి ఎగ్జిబిషన్‌లు ప్రపంచవ్యాప్తంగా నిరంతరంగా నిర్వహించడం ఎంతో ముఖ్యమని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. హైదరాబాదు హైటెక్స్‌లో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధ్యక్షతన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సౌజన్యంతోఎంతో శుక్రవారం నుండి 7తేదీ వరకు జరుగుతున్న థ్రెడ్ పోచంపల్లి' చేనేత ప్రదర్శనను శుక్రవారం ఆయన రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ కోమటి రెడ్డి వెంకటరెడ్డిలతో ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు కోమటిరెడ్డి వెంకటరెడ్డిలు మాట్లాడుతూ కళాకారునికి మన ప్రాచీన కళ మన యొక్క జీవనోపాతోటి పాటు ప్రపంచానికే ఒక సాంస్కృతిని సంప్రదాయాన్ని కల్పించిన వృత్తి ఘనత పోచంపల్లికి దక్కుతుందని అభిప్రాయపడ్డారు. ఈ జిఐ ట్యాగ్ కూడా పోచంపల్లి యొక్క ప్రాశస్త్యం ఆ కళాకారుల యొక్క నైపుణ్యం ఈనాటిదని వేల సంవత్సరాల నుంచి తెలంగాణ ఈ వస్త్ర కాల ప్రపంచ దేశాలకు పరిచయం చేసిన ఘనత గ్పోచంపల్లి గ్రామానిదని పునరుద్ఘాటించారు.ఈ ప్రపంచీకరణలో తట్టుకోగలిగే మన చేనేత కార్మికుల యొక్క జీవనోపాధి తగ్గకుండా ఉండాలంటే వీలైనన్ని రకాలుగా ప్రచారం చేసుకోగలిగితే మన రాష్ట్రానికి కార్మికులకి వృత్తి కాకారులకు మేలు జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నడూ లేని విధంగా అధికారంలోకి వచ్చిన రెండున్నర సంవత్సరాల్లో సుమారు రూ 1000 కోట్లు చేనేత సంఘాలు కళాకారులు కార్మికుల కోసం పథకాల అమలు కోసం కేటాయించినట్లు గుర్తు చేశారు.భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఈ సాంస్కృతికి సంప్రదాయాన్ని కొనసాగించే విధంగా తెలంగాణ ప్రభుత్వం ముందుకు వెళ్తుందనీ భరోసా ఇచ్చారు. చేనేత రంగంలో ఆధారపడి జీవిస్తున్న కుటుంబాల పిల్లల్లో పిల్లలకు టెక్నాలజీ పరంగా మరింత ఆధునిక సాంకేతికతను అందించేందుకు ప్రపంచ పోటీని ఎదుర్కొనేందుకు ఐఐహెచ్ టి ద్వారా హ్యాండ్లూమ్ టెక్నాలజీలో శిక్షణ ఇస్తుందని తెలిపారు.హ్యాండ్లూమ్ రంగం అంతర్జాతీయ పోటీనీ గెలిచేలా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసిందని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఐ ఐ హెచ్ టి ఏర్పాటు ద్వారా చేనేత కార్మిక పరిశ్రమ అభివృద్ధి చెందుతుందని జీవనోపాధిలో కొత్త మార్గాలు వస్తాయని రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం ప్రోత్సాహం ఇస్తూ చేనేత పరిశ్రమకు అండగా నిలబడుతుందని హామీ ఇచ్చారు. ఈ ప్రదర్శనకు చొరవ చూపిన ఎమ్మెల్యే ఎంపీ కలెక్టర్ అనురాగ్ జయంతిని ఆయన అభినందించారు.

డూప్లికేట్ అరికట్టి అమెరికా తానా ఆటా సభల్లో విస్తృత ప్రచారం: ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి దేశ విదేశాల్లో జరిగే పెద్ద పెద్ద మహాసభలలో,అమెరికా తానా ఆటా వంటి సభల్లో విస్తృత ప్రచారం చేయాలని తనవంతుగా కూడా చిత్తశుద్ధితో పని చేస్తానని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు. పార్లమెంటులో చేనేత ఇక్కత్ వస్త్రాల డూప్లికేట్ను సమూలంగా అరికట్టాలని మంత్రి కేంద్రమంత్రికి వినతి పత్రాన్ని ఇచ్చి ఆ వైపుగా చర్యలు తీసుకున్నామని తెలిపారు. డూప్లికేట్ వస్త్రాలతో చేనేత పరిశ్రమకు చిరాగాతంగా మారిందని దాన్ని నిరోధిస్తే ఉత్పత్తులు మరింతగా పెరిగి నాణ్యమైన వస్త్రాలు వినియోగ దారులకు చేరి పరిశ్రమ పట్ల విశ్వాసం పెరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. బడ్జెట్ కేటాయింపులు కూడా చేనేత పరిశ్రమకు ఎక్కువ నిధులు కేటాయించేలా ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రదర్శన ఏర్పాటుకు కలెక్టర్ తీసుకున్న చొరవ అభినందనీయమని కార్మికుల అభ్యున్నతి కోసం మంచిపని చేస్తున్నందుకు అందులో భాగమైనందుకు గర్వంగా ఉందన్నారు.

హైదరాబాద్ నగర ప్రజలు, చేనేత ప్రియులు నిన్నటి నుండి జూన్ 7 వరకు మూడు రోజుల పాటు జరిగే ఈ ఎగ్జిబిన్‌ను సందర్శించి, వస్త్రాలను కొనుగోలు చేసి నేతన్నలకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. కాగా ఈ ఎగ్జిబిషన్‌లో రకరకాల అందమైన చేనేత వస్త్రాలతో కూడిన100 స్టాల్‌ను ఏర్పాటు చేశారు. ప్రదర్శనకు హాజరైన మంత్రులు ఎమ్మెల్యేలు నిర్వాహకులు స్టాల్స్‌ను తిరిగి సందర్శించి చేనేత వస్త్రాలపై ముచ్చటపడి కితాబు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హ్యాండ్లూమ్ చైర్మన్ వెంకరమణ ,పోచంపల్లి మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశం ప్రజాప్రతినిధులు, పోచంపల్లి ప్రొడ్యూసర్స్ కంపెనీ సీఈవో తడక రమేష్ టై అండ్ డై అధ్యక్షులు కర్నాటి బాలరాజు ప్రధాన కార్యదర్శి ఈపూరి ముత్యాలు చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు అంకం పాండురంగం టై అండ్ డై మాజీ అధ్యక్షులు భారత లవ కుమార్ ఏడి శ్రీనివాస్ ఇతర ప్రభుత్వ ఉన్నతాధికారులు చేనేత సహకార సంఘాల ప్రతినిధులు, టై అండ్ డై నేతన్నలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రాణాలను కబలించే కాలుష్యకారక కంపెనీలను తరలించండి

### మంత్రి కొండ సురేఖకు బాధితుల గోడు

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి** : పోచంపల్లి మండల వ్యాప్తంగా ఉన్న ప్రాణాలను కబలించే కాలుష్య కంపెనీలను తక్షణమే తరలించాలని కోరుతూ పోచంపల్లి మండల బాధితులు శుక్రవారం రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా, పోచంపల్లి మండలం, అంతమ్మ గూడెం గ్రామ పరిధిలో ఉన్న రసాయన పరిశ్రమలు చేస్తున్న కాలుష్యం గురించి తమ గోడు వెల్లబోసుకుంటూ కాలుష్య బాధిత గ్రామస్తులు అంతమ్మ గూడెం కాలుష్య విముక్తి పోరాట సమితి ఆధ్వర్యంలో మంత్రిని కలిసి తమ గోడు వెళ్ళబోసుకున్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఆమె రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయంలో జరుగుతున్న కార్యక్రమంలో హాజరైన ఆమెతో కాలుష్యం గురించి బాధిత గ్రామ ప్రజలు గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఉన్న అధికారులకు ఎన్ని ఫిర్యాదులు చేసిన ఫలితం లేకపోవడంతో, అధికారుల అలసత్వంతో విసుకు చెందిన బాధిత గ్రామస్తులు ఆమెతో తమ సమస్యను వెల్లడించారు. సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా హాజలో లాబరేటరీ పరిశ్రమ నుండి పాస్జీన్ మొదలైన విషవాయువులు వస్తున్నట్లుగా జిల్లా అధికారులు నివేదికలు ఇచ్చినప్పటికీ మెంబర్ సెక్రటరీ పరిశ్రమల యాజమాన్యానికి వంత పాడుతూ ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని అంతమ్మ గూడెం కాలుష్య విముక్తి పోరాట సమితి అధ్యక్షులు గుమ్మి దామోదర్ రెడ్డి మంత్రి దృష్టికి తీసుకు వెళ్లినట్లు పోరాట సమితి శుక్రవారం తెలిపారు. సుమారు 100 మందికాలుష్య నియంత్రణ మండలి రాష్ట్ర కార్యాలయానికి చేరి తమ నిరసనను తెలిపారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో కాలుష్య బాధిత బాలుడు రావుల శశికిరణ్, అంతమ్మ గూడెం కాలుష్య విముక్తి పోరాట సమితి సభ్యులు గ్రామస్తులుదామోదర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, ప్రభ, ధనలక్ష్మి , బాల్ రెడ్డి, రాంరెడ్డి, నరసింహా చారి, మహేష్, పక్కీరు, రేణుక, శారదమ్మ, ముత్తమ్మ, అండాలు, నరసింహ ఉన్నారు.



## విస్తృత తనిఖీలు

**ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్ః** గంజాయి నిర్మూలనే లక్ష్యంగా నార్కోటిక్ డాగ్‌తో రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా హోటల్స్, టీ దుకాణాలు, జాతీయ రహదారి వెంట ఉన్న దాబాలు, హోటల్స్, పాన్ డబ్బాలు, బహిరంగ ప్రదేశాలలో తనిఖీలు, సోదాలు నిర్వహించారు.





## స్కూల్ బ్యాగుల పంపిణీ

**ప్రజాపక్షం/బొమ్మలరామారం** : మండలంలోని బోయినపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ప్రాథమిక పాఠశాలలో రమేష్ నాయక్ పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ నోట్ బుక్స్ విద్యార్థులకు అవసరమైన సామాగ్రిని శుక్రవారం రోజున అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకోవాలని ఆయన కోరారు. పాఠశాల విద్యార్థులకు అవసరమైన సామాగ్రిని అందించినందుకు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నూతన గ్రామ శాఖ అధ్యక్షుడు ఎన్నిక



**ప్రజాపక్షం/బొమ్మలరామారం** : మండలంలోని చౌదర్ పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ శాఖ అధ్యక్షుడుగా గుండెబోయిన కుమార్ యాదవ్ ఏకగ్రీవంగా గురువారం ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులు ఫకీర్ రంగారెడ్డి, నమూల మహేష్, ప్రధాన కార్యదర్శి ఏశబోయిన మహేష్ యాదవ్, కోశాధికారి తుమ్మల కొండల్‌లు ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కుకుట్ల ఈశ్వర్ యాదవ్, ఎనగంట్ల వీరేశం, గుర్రం శ్రీనివాస్ రెడ్డి, కోడిమాల బాల్ రెడ్డి, కూకుట్ల భాను ప్రసాద్ యాదవ్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఆదుకోవాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఈనెల 4న అర్ధరాత్రి స్థానిక కలాల్‌వాడలోని గృహం షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధం కాగా విషయం తెలుసుకున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రంగారెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు సంఘటన స్థలాన్ని శుక్రవారం ఉదయం సందర్శించారు. అగ్నిప్రమాదం జరిగిన తీరును పోలీసుల ద్వారా వివరంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రమాదంలో మృతి చెందిన ముగ్గురికి ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని కోరారు. ప్రభుత్వం దిక్కుతోచని స్థితిలో ఉన్న ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని వారు కోరారు. ఆయనతోపాటు సిపిఎం నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రాగిరెడ్డి మంగారెడ్డి, మల్లు గౌతంరెడ్డి ఉన్నారు.



## విద్యుత్ కార్యాలయంలో అగ్నిమాపక శాఖ మాక్ డ్రిల్



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** విద్యుత్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరికీ అగ్ని ప్రమాదాలపై పూర్తి అవగాహన ఉండాలని, ఒక్క నిమిషం ఆలస్యమైనా భారీ ప్రాణ, ఆస్తి నష్టం జరిగే ప్రమాదముందని ఫైర్‌స్టేషన్ అధికారులు స్పష్టం చేశారు. స్థానిక డివిజనల్ విద్యుత్ శాఖ కార్యాలయం ఆవరణలో శుక్రవారం నాడు అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో అగ్ని ప్రమాద నివారణ, సేఫ్టీపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అగ్నిమాపక కేంద్ర అధికారి ఎస్.యాదగిరి, ఎన్.బెంజిమెన్, వారి సిబ్బంది కార్యాలయానికి విచ్చేసి విద్యుత్ శాఖ ఉద్యోగులకు ప్రాక్టికల్‌గా శిక్షణ ఇచ్చారు. సబ్ స్టేషన్లు, కార్యాలయాల్లో అగ్ని ప్రమాదం సంభవిస్తే తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తక్షణమే స్పందించాల్సిన తీరును క్షుణ్ణంగా వివరించారు. కార్యక్రమంలో భాగంగా గ్యాస్ సిలిండర్, విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల మంటలు చెలరేగితే వాటిని ఎలా ఆర్పాలి, ఫైర్ ఎక్స్‌టింగ్విషర్‌ను ఎలా ఉపయోగించాలి అనే అంశాలపై విద్యుత్ సిబ్బందితో ప్రత్యక్షంగా డెమో చేయించారు. అగ్నిమాపక కేంద్ర అధికారి ఎస్. యాదగిరి, డివిజనల్ ఇంజనీర్ శ్రీనివాస చారి, ఏడీఈ కోడిరెక్క రవికుమార్, ఏఈలు రవీందర్ రెడ్డి, అమర్ సింగ్, ఎస్ఎల్ఐ మారం శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఫైర్ సిబ్బంది ఇచ్చిన ఈ శిక్షణ క్షేత్రస్థాయిలో చాలా ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఉద్యోగులు ఏఏఓ శ్రీనివాసరావు, ఆంజనేయులు, షఫీ, విజయ్ కుమార్, సబ్ ఇంజనీర్లు నవీన్ రెడ్డి, వీరభద్రం, రిజ్వాన్, సైదులు, సీనియర్ అసిస్టెంట్ నాగమణి, ఎల్లా చారి, మహిళా ఉద్యోగులు, లైన్ మెన్, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై సమరశీల ఉద్యమాలు చేపట్టాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడ డివిజన్ స్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను అధ్యయనం చేసి వాటి పరిష్కారం కోసం తగిన ఉద్యమాలను చేపట్టాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ కోరారు. శుక్రవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన డివిజన్ స్థాయి నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్పొరేట్ విద్యా, వైద్య సంస్థలు ఫీజులు, డొనేషన్ల రూపంలో కోట్లాది రూపాయలు దండుకుంటూ దోపిడీకి పాల్పడుతున్నాయని మండిపడ్డారు. ఈ దోపిడీని అరికట్టేందుకు ప్రభుత్వం ఎందుకు ఫీజు నియంత్రణ చట్టాన్ని తీసుకురావడం లేదని ప్రశ్నించారు. విద్యా, వైద్యం, నిరుద్యోగం, ఇళ్లు, ఇళ్ల స్థలాలు, పేదలకు రేషన్ షాపుల ద్వారా 14 రకాల నిత్యవసర సరుకులను అందించడం లాంటి ప్రజా సమస్యలపై ఈ నెల నుంచి ఆగస్టు వరకు డివిజన్ వ్యాప్తంగా క్షేత్రస్థాయిలో ఉద్యమ కార్యాచరణ చేపట్టాలని శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఏళ్లుగా ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్నారు. సమావేశంలో వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవి నాయక్, రాగిరెడ్డి మంగారెడ్డి, పరశురాములు, వినోద్ నాయక్, రొండి శ్రీను, మల్లు గౌతమ్ రెడ్డి, రామ్మూర్తి, దయానంద్, కోటిరెడ్డి పాల్గొన్నారు.

## ఆర్‌టిసి ఎంప్లాయిస్ యూనియన్‌లో భారీ చేరికలు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** తెలంగాణ మజ్దూర్ యూనియన్‌కు రాజీనామా చేసి సోమయ్య, డికె.రెడ్డి, హనుమంతు, వెంగల్ రెడ్డి, మహేష్, శీను,లక్ష్మ య్య, దుర్గయ్య, రమేష్, టిజి.రెడ్డిల నాయకత్వంలో వంద మంది కార్మికులు ఎంప్లాయిస్ యూనియన్‌లో చేరగా సాదరంగా ఆహ్వానించారు. టీజీఎస్ఆర్టిసి ఎంప్లాయిస్ యూనియన్ మిర్యాలగూడ డిపో కమిటీ విస్తృత కౌన్సిల్ సమావేశం రాష్ట్ర సహాయ కార్యదర్శి తన్నీరు పాండురంగయ్య అధ్యక్షతన మిర్యాలగూడ బిసి భవన్‌లో జరిగిన సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శ ఈదురు వెంకన్న మాట్లాడుతూ మిర్యాలగూడ డిపోలో కార్మికులు ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ చేసే పోరాటాలకు ఆకర్షితులై స్వచ్ఛందంగా తెలంగాణ మజ్దూర్ యూనియన్‌కు రాజీనామా చేసి ఎంప్లాయిస్ యూనియన్ చేరిన వారికి స్వాగతం పలికి అందరూ కలిసికట్టుగా ఎంప్లాయిస్ యూనియన్ బలోపేతం చేసి ఆర్టీసీ ఉద్యోగులను రాష్ట్ర ప్రభుత్వంలో విలీనం చేసే అంతవరకు ఐక్యంగా పని చేయాలని తెలియజేస్తూ వారందరిని సాదరంగా ఆహ్వానించారన్నారు. సమ్మె తదనంతరం జరిగే పరిణామాలపై వివరిస్తూ మంత్రుల కమిటీ, ఐఏఎస్‌ల కమిటీల ముందు జరిగిన చర్చలలో ఆర్టీసీ ఉద్యోగంలో ప్రభుత్వంలో విలీనం చేస్తామని, 11శాతం పిఆర్సితో 2021 వేతనం సవరణ చేస్తామని, యూనియన్ కార్యకలాపాలను పునరుద్ధరిస్తామన్నారు. విలీన కమిటీలో యూనియన్లకు ప్రాతినిధ్యం ఇవ్వటానికి గుర్తింపు సంఘ ఎన్నికల నిర్వహిస్తామని తెలియజేస్తూ మీటింగ్లను అన్ని యూనియన్లను అంగీకరించాయన్నారు. తదనంతరం మే ఒకటిన రాష్ట్ర ముఖ్యమంత్రితో జరిగిన సన్మాన సందర్భంగా ఆర్టీసీ ఉద్యోగం ప్రభుత్వంలో విలీనం చేయటానికి అన్ని సంఘాలు మూడు ఆప్షన్లు రాసి ఇవ్వమన్నారన్నారు. వెంటనే ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ గా జేఏసీ చైర్మన్గా ఆర్టీసీ ఉద్యోగులను రాష్ట్ర ప్రభుత్వంలో విలీనం చేస్తూ ఈ నెల 2న అపాయింట్మెంట్ డేట్‌ని ఇవ్వాలని వినతిపత్రం ఇచ్చినామన్నారు. సమావేశంలో రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కెఎస్. రెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి బాసాని వెంకటయ్య ప్రచార కార్యదర్శి మనోహర్ హైదరాబాద్ జోనల్ నాయకులు టిఎస్.రెడ్డి ఎంప్లాయిస్ యూనియన్ రీజియన్ కార్యదర్శి ఎన్ఆర్సి.రాజు, సీనియర్ నాయకులు ఎండి.జాబిర్, కెవి.రెడ్డి, మిర్యాలగూడ డిపో నాయకులు మహేందర్, కోటయ్య, సైదులు బిజీ. రావు, సుమారు 150మంది కార్మికులు పాల్గొన్నారు.





## శుద్ధమైన తాగునీటిని అందించేందుకు వాటర్‌ప్లాంట్

**ప్రజాపక్షం/తుంగతుర్తి** : శుద్ధమైన త్రాగునీటిని పేద, మధ్య తరగతి ప్రజలకు అందించేందుకు వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసినట్లు నల్లు చిత్తరంజన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని గానుగుబండ గ్రామంలో నల్లు నర్సింహారెడ్డి అమృతదేవి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించి, రూ.60వేల విలువ గల శవపెటిక ఫ్రీజర్‌ను గ్రామానికి అందచేసి ఆయన మాట్లాడారు. గ్రామంలో తాగునీటి సమస్యను దృష్టిలో పెట్టుకొని ప్లాంట్‌ను ఏర్పాటు చేశామన్నారు. ప్లాంట్ నిర్మాణానికి కంచర్ల రాఘవరెడ్డి ఉపేంద్రమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు కంచర్ల కుశలవరెడ్డి పద్మ దాతగా నిలిచారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాతంగి వెంకటమ్మ కరుణాకర్, గుండగాని సూర్యప్రకాష్, దుర్గయ్య, రాములు, నల్లు కవిత రెడ్డి, అరుణ రెడ్డి, భారతి రెడ్డి, యనగందుల లావణ్య మధుసూదన్, నల్లు రాంచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ శుక్రవారం డ్రైడే తప్పనిసరి



**ప్రజాపక్షం/పెన్‌పహాడ్** : రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధుల నివారణకు ప్రతి శుక్రవారం తప్పనిసరిగా ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ప్రసిద్ధ్, అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ మోతీలాల్ ఆదేశించారు. శుక్రవారం పెన్‌పహాడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, చీదెళ్ల ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాన్ని వారు సంయుక్తంగా సందర్శించి సమీక్షించారు. గ్రామాల్లో నిల్వ నీరు లేకుండా చూడాలని, దోమల పెరుగుదలను అరికట్టేందుకు పంచాయితీ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పారిశుద్ధ్య చర్యలు ముమ్మరం చేయాలని స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన, కుష్ఠు వ్యాధి నిర్మూలన కార్యక్రమాల రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ రాజేష్, ఆరోగ్య విస్తరణ అధికారి తాడూరి వెంకన్న, ప్రియాంక, ప్రేమ్‌కుమార్, మాధవి, ఆశా కార్యకర్తలు, ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## మత్స్య సహకార సంఘం చైర్మన్‌గా బానోతు సైదులు నాయక్

**ప్రజాపక్షం/గరిడేపల్లి** : మండలంలోని తాళ్ళమల్కాపురం గ్రామంలో మత్య సహకార సంఘం ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బానోతు సైదులు నాయక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం ఎన్నికల అధికారి యం. అమరేందర్ ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ తన పదవి బాధ్యతలను నిబద్ధతతో గ్రామాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. తన గెలుపుకు కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు త్రిపురం అంజన్ రెడ్డి, మాజీ జడ్‌పిటిసి పెండెం శ్రీనివాస్, తాళ్ళమల్కాపురం గ్రామ సర్పంచ్ కర్రి మహేష్, మాజీ సర్పంచ్ బానోతు ఉషా వెంకటేశ్వర్లు, విటి నాయక్, బానోతు రాములు నాయక్ పాల్గొన్నారు.





## దేవాలయ భూమికి కౌలు పాట పూర్తి

**ప్రజాపక్షం/త్రిపురారం** : మండలంలోని బొర్రాయపాలెం గ్రామంలో ఉన్న శ్రీశ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి దేవస్థానం భూముల కౌలు వేలంపాట ఈఓ నవీన్,చైర్మన్ వసంత రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈసందర్భంగా ఈఓ నవీన్ మాట్లాడుతూ బొర్రాయపాలెం గ్రామానికి చెందిన పెద్ద బోయిన మొగిలయ్య రెండు సంవత్సరాలకు గాను 21 ఎకరాల 20 గుంటల భూమిని ఎనిమిది లక్షల ఐదు వేల రూపాయలకు వేలంపాటలో దక్కించుకున్నారని తెలిపారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ పుల్ల యాదవ్,హనుమంత్,మధు,ఆలయ కమిటీ సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళుతున్న అధికారులకు ఘన సన్మానం



**ప్రజాపక్షం/రామన్నపేట** : రామన్నపేట మండల పరిధిలోని ఇంద్రపాలనగరం గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యదర్శిగా 6 సంవత్సరాలనుండి విశేషమైన సేవలు అందించిన ఎస్‌కె.రసూల్ మరియు వ్యవసాయ విస్తరణ అధికారిగా రైతులకు గత 7 సంవత్సరాలనుండి విశేష సేవలు అందించి వ్యవసాయ విస్తరణ అధికారి మామిండ్ల కిరణ్ బదిలీ పైన వెళుతుండడంవల్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేసి వారి సేవలను గుర్తించి జ్ఞాపికలను అందజేస్తూ గ్రామసర్పంచ్ గర్దాస్ విక్రమ్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు గ్రామపెద్దలు, ప్రజలు, రైతులు, మహిళలు, గ్రామంలోపని చేసే ఇతర శాఖల అధికారులు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాయినాల కార్యక్రమం

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్** : అధిక జ్యేష్ఠ మాసం సందర్భంగా సూర్యాపేట వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆర్యవైశ్య మహిళలు శుక్రవారం అమ్మ వారికి వాయినాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మ వారికి గాజులు, పసుపు, కుంకుమ, వివిధ రకాల పండ్లు, పూలు, స్వీట్లు సమర్పించారు. లలితా సహస్రనామ పారాయణం, విష్ణు సహస్రనామం, వాసవి మాత పారాయణం, మణిద్వీప వర్ణన గానం చేశారు. నూతనంగా పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన బెలిదె శ్రీనివాసులు రాధా దంపతులను దేవాలయ కమిటి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమిటి అధ్యక్షులు సింగిరికొండ రవీందర్, కార్యదర్శి ఈగ వెంకటేశ్వర్లు, ఆర్యవైశ్య ప్రముఖులు తాళ్లపల్లి రామయ్య, గుండా శ్రీధర్, చల్లా లక్ష్మ య్య, బిక్కుమల్ల కృష్ణ, రాచకొండ శ్రీనివాస్ పాల్గొన్నారు.



## జర్నలిస్టు పిల్లలకు ప్రైవేట్ పాఠశాలలో ఫీజు రాయితీ ఇవ్వాలి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** జిల్లాలోని వివిధ ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న జర్నలిస్టు పిల్లలకు ఫీజుల్లో రాయితీ ఇవ్వాలని టియుడబ్ల్యూజె(ఐజేయు) జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.జర్నలిస్టు పిల్లలకు ప్రవేట్ పాఠశాలలో ఫీజు రాయితి ఇవ్వాలని కోరుతూ టియుడబ్ల్యూజె(ఐజేయు)ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా విద్యాశాఖఅధికారి సుశీందర్‌రావు కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో ప్రింట్ ,ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేయుచున్న జర్నలిస్టు పిల్లలు వివిధ ప్రవేట్ పాఠశాలలో చదువుతున్నారని ప్రవేటు పాఠశాలలో వేలాది రూపాయలు ఫీజులు చెల్లించాల్సి ఉండటంతో ఆఫీజులను చెల్లించలేక చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ప్రవేట్ పాఠశాలల యాజమాన్యం వారు ఫీజులు చెల్లించాలని వత్తిడి చేయడంతో కొందరు విద్యార్థిని విద్యార్థులు ఫీజులు చెల్లించలేక మధ్యలోనే విద్యను మధ్యలోనే నిలిపివేస్తున్నారని అన్నారు.జర్నలిస్టు కుటుంబంలోని ఒకరికి పూర్తి రాయితిని, ఇంకొకరికి 50,మరొకరి 30 రాయితీని ఇతర జిల్లాలో కల్పించడం జరుగుచున్నదని జిల్లాలోని జర్నలిస్టు పిల్లలకు 75 ఫీజు రాయితీని కల్పించాలని కోరారు.అదేవిధంగా వెంటనే ప్రవేట్ పాఠశాలల యాజమాన్యాలకు తగిన ఉత్తర్వులు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఆసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పులిమామిడి మహేందర్ రెడ్డి,ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు పరమేష్,సంఘం నాయకులు మాదరి యాదగిరి,ఎర్రెడ్ల చంద్రశేఖర్ రెడ్డి, అబ్బోజు మదనాచారి,గంగాధర వెంకటేశ్వర్లు,పిట్టల రామకృష్ణ,కోశాధికారి పొట్టుముత్తు అశోక్,వంగాల శ్రీనివాసరెడ్డి,తెల్గమళ్ల దశరథ,ఎండి సయ్యద్, లింగయ్య డిఎస్ యాదవ్,దొటి శ్రీనివాస్,సోమచంద్రశేఖర్,ఎస్ రాంప్రసాద్,టి శంకర్ పాల్గొన్నారు.

## గ్రామీణ క్రీడాకారులను వెలుగులోకి తీసుకొస్తున్న అనురాగ్ యూనివర్సిటీ



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** గ్రామీణ ప్రాంతాల నుంచి వెలుగులోకి వస్తున్న క్రికెట్ ప్రతిభను ప్రోత్సహించేందుకు అనురాగ్ యూనివర్సిటీ దీర్ఘకాలిక కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని అనురాగ్ యూనివర్సిటీ వైస్ ప్రెసిడెంట్ ఆఫ్ స్ట్రాటజీ అనురాగ్ పల్లా తెలిపారు.టీజీ20 లీగ్‌లో నల్లగొండ ప్రాంతానికి ప్రాతినిధ్యం వహిస్తున్న అనురాగ్ నల్గొండ నైట్స్ జట్టు జెర్సీని శుక్రవారం పట్టణంలోని మర్రిగూడ బైపాస్‌లో గల ఎంఎన్ఆర్ కన్వెన్షన్‌లో ఘనంగా ఆవిష్కరించారు.ఈకార్యక్రమంలో నల్లగొండ,సూర్యాపేట,యాదాద్రిభువనగిరి జిల్లాలకు చెందిన 2530 క్రికెట్ అకాడమీల నుంచి 700 మందికి పైగా యువ క్రికెటర్లు,60 మందికి పైగా కోచ్‌లు పాల్గొన్నారు. ఈసందర్భంగా అనురాగ్ పల్లా మాట్లాడుతూ గ్రామీణ యువ క్రికెట్ క్రీడాకారులకు కోచింగ్,శిక్షణ సదుపాయాలు,ప్రాక్టీస్ మ్యాచ్‌లు,టాలెంట్ ఐడెంటిఫికేషన్ అవకాశాలను అందిస్తూ వారి అభివృద్ధికి పూర్తి స్థాయిలో సహకారం అందిస్తామని పేర్కొన్నారు. అనురాగ్ నైట్స్ హెడ్ కోచ్ డిబి రవితేజ యువ ఆటగాళ్లతో ప్రత్యేకంగా మమేకమై ఫిట్‌నెస్,నైపుణ్యాల అభివృద్ధి, క్రమశిక్షణతో కూడిన శిక్షణ, ఆటలో నిరంతర మెరుగుదల వంటి అంశాలపై విలువైన సూచనలు చేశారు. బ్యాటింగ్, బౌలింగ్, ఫిట్‌నెస్‌కు సంబంధించిన ప్రశ్నలకు సమాధానాలు ఇస్తూ ఆటగాళ్లను ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో జట్టు అసిస్టెంట్ కోచ్ రోనాల్డ్ రోడ్రిగ్స్, ఫిజియో, ట్రైనర్, మేనేజర్, మెంటార్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలలోనే సాధ్యం



**ప్రజాపక్షం/త్రిపురారం:** నాణ్యమైన విద్య ఆటపాటలతో విద్య ప్రభుత్వ పాఠశాలలోనే సాధ్యమని త్రిపురారం మండల విద్యాధికారి రవి నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని రాగడప గ్రామం లో స్థానిక సర్పంచ్ సఫియా బేగం, పంచాయతీ కార్యదర్శి పల్లవిలతో కలిసి గ్రామంలోని ప్రతి ఇంటికి తిరిగి గ్రామంలో మూతబడి పోయిన ప్రాథమిక పాఠశాలను పున ప్రారంభించడం జరిగిందన్నారు.ఉచిత పుస్తకాలు పిల్లవాళ్ళకు దుస్తులు మధ్యాహ్నం నాణ్యమైన భోజనం అందిస్తూ మంచి ఆటపాటలు నేర్పిస్తూ విద్యను అందించడం జరుగుతుందన్నారు.ఉపాధ్యాయులు ఎంతో శ్రద్ధగా విద్యను విద్యార్థులకు అందించడంతోపాటు క్రమశిక్షణ నేర్పిస్తూ గురుకుల సైనికు లాంటి పాఠశాలకు కూడా ట్రైనింగ్ అందిస్తారని ఆయన పేర్కొన్నారు. గ్రామంలో పాఠశాలను పున ప్రారంభించడానికి గ్రామంలో ఉన్న ప్రతి పిల్లవాళ్ళను పాఠశాలకు పంపాలని ఆయన అన్నారు. వారి వెంట పాఠశాల టీచర్ నస్రిన్,అంగన్వాడి టీచర్ రజిత,వార్డు సభ్యులు బాలయ్య,పెద్ద వెంకటయ్య,జొన్నలగడ్డ గజేంద్ర, బిక్షం గ్రామస్తులు పాల్గొన్నారు.

## పచ్చదనమే భావితరాలకు భవిష్యత్

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** పచ్చదనాన్ని పెంపొందించేందుకు విస్తృత స్థాయిలో వృక్షారోపణ కార్యక్రమాలను చేపట్టాల్సిన అవసరం ఉందని మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి అన్నారు.శుక్రవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఎంఎల్‌జీ రోడ్డులో గల నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఆవరణలో మొక్కలనాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రకృతి పరిరక్షణ, పర్యావరణ సమతుల్యత,వాతావరణ మార్పుల నియంత్రణలో వృక్ష సంపద కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. మున్సిపల్ కమిషనర్ బచ్చలకూరి శరత్



చంద్ర మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణను ప్రజా ఉద్యమంగా మలచాల్సిన అవసరం ఉందన్నారు.ఈకార్యక్రమంలో డివిజన్ 21 కార్పొరేటర్ ఇబ్రహీం మొహమ్మద్,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,పి.అశోక్,అసిస్టెంట్ ఇంజనీర్‌అసీం బాబా,శానిటరీ సూపర్వైజర్ జి.శ్రీనివాస్,వార్డు అధికారి సిహెచ్.శృతి,హరితహారం సిబ్బంది,పారిశుద్ధ్య సిబ్బంది,ఇంజినీరింగ్ విభాగ సిబ్బంది, ఎన్‌పీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యమ నేతపై విమర్శలు సరికావు

**ప్రజాపక్షం/నకిరేకల్:** తెలంగాణ ఉద్యమ నేత ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశంపై మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య చేసిన వ్యాఖ్యలు సరికావని తెలంగాణ జేఏసీ నాయకులు పేర్కొన్నారు.నకిరేకల్‌లో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో జేఏసీ నేత పూజార్ల శంబయ్య మాట్లాడుతూ,వేముల వీరేశం విద్యార్థి దశ నుంచే ప్రజా సమస్యలు,తెలంగాణ ఉద్యమం కోసం పోరాడిన నాయకుడని తెలిపారు. ఆయన ఉద్యమ చరిత్ర రాష్ట్ర ప్రజలకు తెలుసునని, అవగాహన లేకుండా విమర్శలు చేయడం తగదన్నారు.ప్రజలు,పార్టీ కోసం కష్టపడుతున్నందుకే వేముల వీరేశంకు ప్రభుత్వ విప్ బాధ్యతలు అప్పగించారని చెప్పారు. సమావేశంలో శంభులింగారెడ్డి,నాగులంచ వెంకటేశ్వరరావు,గద్దపాటి దానయ్య,బొల్లికొండ లింగయ్య, ఏసుపాదం, శెట్టిపల్లి కాశీరాం తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పిల్లలను గుర్తించి కౌన్సెలింగ్



**ప్రజాపక్షం/నకిరేకల్** : ప్రొఫసర్ జయశంకర్ బడిబాట 2026/27 కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ప్రత్యేక అవసరాలు గల పిల్లల గుర్తింపు,ఇంక్లూసివ్ ఎడ్యుకేషన్ సపోర్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు.భవిత కేంద్రం నుంచి ర్యాలీ చేపట్టి ప్రత్యేక అవసరాలున్న చిన్నారులు.కొండా ఆదిత్యారాం,ఉబ్బతోటి జీవన్‌కుమార్‌లను గుర్తించి వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చారు.అనంతరం భవిత కేందర్రంలో ప్రవేశాలు కల్పించి,ప్రభుత్వం అందించే సదుపాయాలను వినియోగించుకోవాలని సూచించారు.ఈకార్యక్రమంలో మండల విద్యాధికారి ఎం.నాగయ్య,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు కె. రాములు,ప్రత్యేక ఉపాధ్యాయులు ఫరీదా బేగం,విగౌస్,శ్రీనివాస్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉపాధి చోట.. బడిబాట



**ప్రజాపక్షం/నకిరేకల్** : బడిబాట కార్యక్రమంలో భాగంగా నకిరేకల్ మండలంలోని పాలెం ప్రాథమికోన్నత పాఠశాల బృందం శుక్రవారం ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రాంతంలో ప్రచారం నిర్వహించారు. కూలీలను కలిసి ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని కోరారు.ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్యా సదుపాయాలు,ఉచిత పాఠ్యపుస్తకాలు,యూనిఫాంలు,మధ్యాహ్న భోజనం తదితర అంశాలను వివరించారు.ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అందిస్తున్నాయని తెలిపారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ నోముల కృష్ణవేణి,ఉపాధ్యాయులు ఎల్.నగేష్, టి.నర్సింహమూర్తి,జి.కల్పన,కె.విద్యాసాగర్‌రెడ్డి,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు మాచర్ల సువర్ణ పాల్గొన్నారు.

## రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/నకిరేకల్** :ఈనెల 9,10 తేదీల్లో హైదరాబాద్ కాచిగూడలోని తుల్జా భవన్‌లో రైతుకూలీ సంఘం రాష్ట్ర సదస్సును నిర్వహిస్తున్నట్లు ఆసంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు బొమ్మకంటి కొమురయ్య తెలిపారు.శుక్రవారం స్థానిక మెయిన్ సెంటర్‌లో ఆసదస్సు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలని,ఎంఎస్ స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేయాలని, కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.రైతు,కూలీ వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలస యాదగిరి,బంటు రామలింగయ్య,జంజరాల వెంకటయ్య,పసుపులేటి సోమయ్య, పుట్ట లింగయ్య,భద్రయ్య,బంటు రాము పాల్గొన్నారు.



## రైతులకు నాణ్యమైన సేవలందించాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ (ఆత్మకూర్(-ఎస్))** : రైతులకు నాణ్యమైన పురుగుమందులు, విత్తనాలు అమ్మాలని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ముక్కుడుదేవులపల్లి గ్రామంలో శివ గణేష్ ఫెర్టిలైజర్స్, సీడ్స్ దుకాణాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతులకు లాభసాటి కలిగించే ఎరువులు, విత్తనాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీదండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్‌లు ఫయాజ్, మధుకర్, ఉపసర్పంచ్ మల్లేష్, నాయకులు మల్లెపాక అనిల్, అబ్దుల్ రహీం, ధరావత్ వీరన్న నాయక్, దిలీప్ రెడ్డి పాల్గొన్నారు.

## నిండు నూరేళ్లు జీవించాలి



**ప్రజాపక్షం/నడిగూడెం:** రాష్ట్ర ప్రభుత్వం విశ్రాంత ఉద్యోగల సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, విశ్రాంత ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షులు ఎండి ఖలీల్ అహ్మద్, చాకిరాల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా కౌన్సిలర్ రాంపల్లి వెంకటేశ్వర్లు వారి ఇరువురి జన్మదినం సందర్భంగా వారి గృహలను సందర్శించి వారి కుటుంబ సభ్యుల సమక్షంలో శాలువాలతో సన్మానించి, స్వీట్లు అందజేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెన్షనర్లు నిండు నూరేళ్లు జీవించాలని విశ్రాంత ఉద్యోగుల సంఘం అభివృద్ధికి సేవలందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుండు అనంతరాములు, బాలాజీ నాయక్, ఎండి ఇబ్రహీం, తూము వెంకటేశ్వర రావు, దున్నఅంజయ్య, షేక్ ఇబ్రహీం, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## గడ్డిపల్లి సీడ్స్ ఫ్యాక్టరీల తనిఖీ

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** మండల పరిధిలోని గడ్డిపల్లి గ్రామంలోని సీడ్స్ ఫ్యాక్టరీలను శుక్రవారం గరిడేపల్లి ఎస్ఐ శ్రీకాంత్‌గౌడ్ అకస్మికంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఫ్యాక్టరీలో భద్రత ప్రమాణాలు, కార్మికుల హాజరు వివరాలు, నిర్వహణ, విధి విధానాలను పరిశీలించి యాజమాన్యానికి అవసరమైన సూచనలు, సలహాలు అందజేశారు. రికార్డులు సక్రమంగా ఉండేలా చూసుకోవాలని, కార్మికుల భద్రత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణలో ఇలాంటి తనిఖీలు కొనసాగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఉద్దీపన ఫౌండేషన్ ద్వారా పేదలకు చేదోడు

**ప్రభుత్వ విప్ వేముల వీరేశం**

**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి** : కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి పేద కుటుంబానికి అందించడమే తమ లక్ష్యమని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం స్పష్టం చేశారు.ఉద్దీపన శానిటైజింగ్ షాప్‌ను ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల12వ తేదీ నుంచి ప్రభుత్వ పాఠశాలలు పునఃప్రారంభం అవుతునేపద్యంలో ప్రభుత్వం మండలంలో 6 ప్రీ ప్రైమరీ పాఠశాలలకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ బడులను తీర్చిదిద్దుతున్నామని చెప్పారు.పేద పిల్లల చదువుకు ఉద్దీపన ఫౌండేషన్ ద్వారా నేను అనునిత్యం సహాయ సహకారాలు అందిస్తాను.ఆర్థిక ఇబ్బందులతో చదువు ఆపేసిన పిల్లలు నా దృష్టికి వస్తే వారి పూర్తి చదువు బాధ్యత నేనే తీసుకుంటా అని హామీ ఇచ్చారు.ఉద్దీపన ఫౌండేషన్ ద్వారా పేదలకు,పేద




విద్యార్థులకు, మహిళా సంఘాలకు నిరంతరం చేయూతనందిస్తున్నామని,అవసరమైన వారు సంప్రదించాలని కోరారు.నకిరేకల్ నియోజకవర్గం గత ప్రభుత్వ పాలన కంటే వేగంగా అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐతరాజు యాదయ్య,పాశం శ్రీనివాస్ రెడ్డి,సట్టు సత్తయ్య, పుల్లెంల అచ్చాలు గౌడ్,మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జేర్రిపోతుల భరత్ కుమార్,బింగి కొండయ్య,ఇడుకల్ల సంపత్, చెరువుగట్టు దేవస్థానం డైరెక్టర్లు సిద్ధగోని స్వామి,గొలుసుల చందు తదితరులు పాల్గొన్నారు.

# వారసత్వ భూమిని కబ్జా చేస్తే చూస్తూ ఊరుకోం



**ప్రజాపక్షం/సూర్యాపేట** : మా నాన్న స్వయంగా కష్టపడి సంపాదించి మాకు వారసత్వంగా ఇచ్చిన స్థిరాస్తి (భూమి)ని కొందరు అక్రమార్కులు కబ్జా చేస్తే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని నల్లు ఉమాజ్యోతి నల్లు చిత్తరంజన్ రెడ్డి దంపతులు స్పష్టం చేశారు. శుక్రవారం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మా ముగ్గురు అన్నాదమ్ములకు 50 ఏండ్లకు పైగా మా నాన్న జనగాం రోడ్డులోని 478, 479, 480 సర్వే నంబర్‌లో గల 12.20 ఎకరాల భూమిని మా తండ్రి కొనుగోలు చేయడం జరిగిందన్నారు. దీనికి సంబంధించి ఇందులో 2425 గజాల భూమిని అమ్మినా, ఇంకా మాకు ఒరిజినల్ పట్టా భూమి ఉందన్నారు. ఈ భూమిని మేము ఇంతవరకు ఎవరికి ఎలాంటి సెల్ అగ్రిమెంట్ రిజిస్ట్రేషన్ చేయలేదన్నారు. 50 ఏండ్లకు పైగా ఇదే భూమిపై అన్ని ప్రభుత్వ అనుమతులతో రిజిస్ట్రేషన్ చేసుకొని ఉన్నామన్నారు. అయితే ఇటీవల కొందరు ఆ ఒక్క భూమిని దౌర్జన్యంగా ఆక్రమించుకునేందుకు పథకం ప్రకారం సెల్ అగ్రిమెంట్ చేశామని మాపై విషప్రచారం చేస్తున్నారని దీనిని మేము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వృత్తిరిత్యా తాము విదేశాల్లో ఉద్యోగం చేస్తూ ఉన్నామని నేటి వరకు ఈ భూమిపై ఎవరికి ఎలాంటి అమ్మకం సెల్ జిపిఏ గాని చేయలేదని స్పష్టం చేశారు. కాని కొందరు తమ భూమిని కాజేసేందుకు నకిలీ డాక్యుమెంట్స్ సృష్టించి తాము లేకపోవడంతో భూమి తమదంటూ అక్రమంగా ఇతరులకు కట్టబెట్టడం దుర్మార్గమని వాపోయారు. దీంతో మేము ఒరిజినల్ డాక్యుమెంట్లతో కోర్టులో పిటిషన్ వేయడం జరిగిందన్నారు. విదేశాల్లో మేము ఉద్యోగాలు చేసుకుంటున్న కారణంగా మా సొంత భూమిని మాకు సంబంధించిన వ్యక్తికి జిపిఏ చేయడం జరిగిందని వెల్లడించారు. తాము వారసత్వంగా వచ్చిన స్థిరాస్థి ఈ భూమి అని మరోమారు స్పష్టం చేశారు.

# మోదీ మాటలు ఆచరిస్తే దేశం విశ్వగురువు

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్** : మోడీ మాటలు విని ఆచరిస్తే దేశం బాగుంటుందని మనందరం బాగుంటామని మనందరం బాగుంటామని దేశం విశ్వగురువు అవుతుందని హుజూర్‌నగర్ మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర నాయకులు శానంపూడి సైదిరెడ్డి అన్నారు. జాతీయ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏక్ పెడ్ మాతా కే నామ్ పేలో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని బిజెపి కార్యాలయ భవన నిర్మాణ స్థలంలో తన తల్లి సత్యవతితో కలిసి మొక్కలు నాటి మాట్లాడారు. జనహితం మోడీ హితమని ఆయన అందరి నాయకుడని పర్యావరణ హితానికై మోడీ కృషి చేస్తున్నారని అందుకే అమ్మ పేరున ఒక మొక్క నాటాలని పిలుపునిచ్చినట్లు తెలిపారు. రాజకీయం అంటే సంపాదించుకోవటమే అనుకునే ఈ రోజుల్లో దేశం



కోసం దేశ సంస్కృతి కోసం ఆలోచిస్తూ భారతదేశాన్ని ప్రపంచ పటంలో విశ్వగురువుగా తీర్చిదిద్దేందుకు మోడీ కృషి చేస్తున్నాడన్నారు. రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో ఎలాంటి పొత్తులు లేకుండా బిజెపి అధికారం కైవసం చేసుకోవడం ఖాయమని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జల్లి గణేష్, చలమల్ల నరసింహ, గజ్జల వెంకటరెడ్డి, పాండురంగాచారి, కోడి లింగయ్య, పరుశురాం, రవి ల్గొన్నారు.

## దానం చేయడం సృష్టిని కాపాడినట్లే

**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి** : మండలంలోని మాధ ఏడవెల్లి గ్రామ వాస్తవ్యులు,ఎన్ఆర్ఐ పాశం గోపాల్ రెడ్డిహేమలత దంపతుల కూతురు పాశం మనుశ్రీ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా నిరుపేదలు,నిరాశ్రయులు అన్నదానం నిర్వహించారు.మనం స్వచ్ఛంద సంస్థలో 578వ రోజు నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా దాదాపు 100 మందికి అన్నదానం చేశారు.ఈసంస్థలో తాము 4వ సారి అన్నదానం చేయడం చాలా సంతోషంగా ఉందని పాశం గోపాల్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఇంట్లో ముఖ్యమైన రోజులను గుడిలోనే కాకుండా నిరుపేదలు ఉండే ప్రదే



శాల్లో దానం చేయడం సృష్టిని కాపాడినట్లే.పెద్ద పెద్ద ఫ్లెక్సీలతో గుర్తింపు రాదు.ఇలాంటి దానాలతోనే నిజమైన గుర్తింపు వస్తుంది. రోడ్డు మీద నిరాశ్రయులు చాలామంది ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సామ నరేందర్ రెడ్డి,రూపాని సత్తయ్య, గుర్రం సత్యం,ఏడెం సత్యం, అలుగుబెల్లి రాజశేఖర్ రెడ్డి,కొప్పు నాగరాజు గౌడ్,కొప్పు ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.



## కార్మికుల హక్కుల సాధనకై సమ్మె

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం** : మండల కేంద్రంలో వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సమ్మెకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు దుబ్బాక సంజీవ మాట్లాడుతూ కార్మికుల చెమటతో పరిశ్రమలు పనులు నడుస్తున్నప్పటికీ వారి హక్కులు మాత్రం నిర్లక్ష్యానికి గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక సంఘాలలో సభ్యులుగా గుర్తించబడిన వారే పనులు చేయాలని, సంఘాలలో లేని వ్యక్తులు నిర్మాణ పనులను చేపట్టరాదని హెచ్చరించారు. భవన నిర్మాణ గుత్తాదారులు, సంఘం యూనియన్లు లేకుండా పనిచేసిన జరిమానా చెల్లించవలసి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ, సిఐటియు, ఐఎన్‌టియుసి కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్‌కు ఎంపిక



**ప్రజాపక్షం/నేరేడుచర్ల** : నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్‌కు నేరేడుచర్ల పిఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి చదువుతున్న 6గురు విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. మధు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపికైన విద్యార్థులు ఆర్. శశిప్రియా, అబ్దుల్ దిల్షాద్, టి సాయితేజ, జి. రాంచరణ్, షేక్ ఇంతియాజ్, పి. సాగర్‌లకు 9, 10 తరగతుల తోపాటు, ఇంటర్ 2 సంవత్సరాలు కలిపి మొత్తం నాలుగు సంవత్సరాలకు గాను ఒక్కొక్కరికి సంవత్సరానికి రూ.12వేల చొప్పున మొత్తం రూ.48వేల స్కాలర్‌షిప్ అందనున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వ స్కాలర్‌షిప్స్ ఎంపిక పట్ల ఉపాధ్యాయ బృందం, సిబ్బంది, విద్యార్థులను అభినందించారు.

## బదిలీలు సహజం




**ప్రజాపక్షం/గరిడేపల్లి** : విధి నిర్వహణలో ప్రతి ఒక్క సిబ్బందికి బదిలీలు సహజమని ఎస్ఐ శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఉమెన్ హెడ్ కానిస్టేబుల్ సైదమ్మ, కానిస్టేబుల్ సతీష్ నాయుడు బదిలీపై వెళ్తున్న సందర్భంగా వారిని సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా తమ సేవలను ఇదే నిబద్ధతతో కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## సాయిలు మృతి బాధకరం

**ప్రజాపక్షం/నడిగూడెం:** కుంభం సాయిలు అకాల మరణం చాల బాధకరమని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్‌పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సాయిలు నివాసంలో ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరమార్శించారు. సాయిలు కుటుంబానికి అండగా ఉంటామన్నారు. నివాళులర్పించిన వారిలో పల్లపు శ్రీనివాస్, దున్న శ్రీకాంత్, షేక్ నాజీయా రయాజ్, గుంజా శ్రీకాంత్ పాల్గొన్నారు.



## చిన్నారులకు ఆశీర్వాదం

**ప్రజాపక్షం/చందంపేట;** చందంపేట మండలం పోలేపల్లి గ్రామానికి చెందిన నాగిళ్ల సైదులు శైలజ దంపతుల కుమార్తె సిరి, కుమారుడు సాత్విక్ ల నూతన పట్టువస్త్రాలంకరణ మహోత్సవం పోలేపల్లి గేటు ధనలక్ష్మీ ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ఈకార్యక్రమానికి దేవరకొండ మాజీ ఎంఎల్‌ఏ రమావత్ రవీంద్రకుమార్ హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ నోముల శ్రీనయ్య, బిఆర్ఎస్ మండల నాయకులు అందుగుల సైదులు, గ్రామశాఖ వెంకటరెడ్డి, నారాయణరెడ్డి, నర్సిం హా, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## జెర్సీని అందజేత



**ప్రజాపక్షం/డిండి;** డిండి టౌన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొన్న ఎల్లగడ్డ తండకు చెందిన ఈసిసి జట్టుకు బిఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్‌నాయక్ ఆధ్వర్యంలో జెర్సీని బిఆర్ఎస్ నాయకులు, పెద్దతండ మాజీ సర్పంచ్ వెంకటేష్ చేతుల మీదుగా అందజేశారు.

## వహీద్ మృతి బాధాకరం

**ప్రజాపక్షం/డిండి;** డిండి మండలం దాసరినెమలిపూర్ గ్రామానికి చెందిన ఎండి. ఉస్మాన్ కుమారుడు వహీద్ మృతి బాధాకరం అని దేవరకొండ మాజీ ఎంఎల్‌ఏ రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. రెండు రోజులు క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వహీద్ కుటుంబాన్ని శుక్రవారం హైదరాబాద్‌లోని బ్రాహ్మణపల్లి లో మాజీ ఎంఎల్ఏ రవీంద్రుమార్ పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు ప్రశాంత్‌రావు, రామచంద్రం, శ్రీను, కొండల్‌రెడ్డి, నరేందర్, భగవంత్, వెంకట్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** తుర్కపల్లి మండలంలోని దత్తాయిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కాంప్లెక్స్ పరిధిలోని ఇబ్రహీంపురం, కోనాపురం గ్రామాలలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ప్రైవేటు పాఠశాలకు వెళ్లే విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి, ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్నటువంటి విద్యా సదుపాయాల గురించి అవగాహన కల్పించారు. 5వ తరగతి నుంచి 10వతరగతి వరకు ఇంగ్లీష్ మీడియం బోధన ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థులు వచ్చే విధంగా గ్రామాల్లో పిల్లలను చైతన్యపరిచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జె కరుణాకర్, ఉపాధ్యాయులు, కె.శాంతా కుమారి, జి.గీత, కె.వెంకట్ రెడ్డి, యం.రాజశేఖర్, ఎ.వీరస్వామి పాల్గొన్నారు.



# పర్యావరణ పరిరక్షణ ప్రతీ పౌరుడి బాధ్యత

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) వై.అశోక్ రెడ్డి అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)వై.అశోక్ రెడ్డికి గ్రీన్ సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో ఇండోర్ ప్లాంట్‌ను అందజేశారు.అర్జాల బావి వద్ద గల జీవీఆర్ స్కూల్ దగ్గర మొక్కలు నాటారు.అనంతరం గ్రీన్ సోషల్ సర్వీస్ సొసైటీ చైర్మన్ ఏనుగుల శంకర్ రెడ్డి,జీవీఆర్ స్కూల్ కరస్పాండెంట్ గోనె వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పెరుగుతున్న కాలుష్యం,అడవుల నరికివేత,వాతావరణ మార్పుల కారణంగా భవిష్యత్ తరాలకు అనేక సవాళ్లు ఎదురవుతున్నాయని తెలిపారు.ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం,ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం,



నీటి వనరులను సంరక్షించడం వంటి చర్యల ద్వారా పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇతర ఎన్జీఓ ప్రతినిధులు గంగాధర్,వెంకటేశ్వర్లు, ఏనుగుల వెంకట్ రెడ్డి,బొడ్డుపల్లి వెంకట చారి,కట్ట యాదగిరి,కత్తుల హరికృష్ణ,పురుషోత్తం,శ్రీనివాస రావు, శ్రీనివాస్,విజయ్, మౌనిక పాల్గొన్నారు.

# ఒక్క రూపాయి ఎక్కువ అమ్మినా కఠిన చర్యలు



**ప్రజాపక్షం/చండూరు:** ఎరువులు , విత్తనాలు , పురుగు మందులను ప్రభుత్వం నిర్ణయించిన ధరకు ఒక్క రూపాయి ఎక్కువ అమ్మిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మునుగోడు ఏడీఏ వేణుగోపాల్ ఎరువుల దుకాణాదారులను హెచ్చరించారు. మండలంలోని బంగారిగడ్డ రైతు వేదికలో శుక్రవారం విత్తన ఎరువుల దుకాణాదారుల డీలర్ల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ఏడీఏ వేణుగోపాల్ మాట్లాడుతూ దుకాణాదారులు నాణ్యమైన విత్తనాలను ,పురుగుల మందులను అందించాలని అన్నారు. డిఏపి , కాంప్లెక్స్ ఎరువులను ప్రభుత్వం నిర్ణయించిన ఎమ్మార్పీ ధరకు మాత్రమే రైతులకు అమ్మాలని అన్నారు. డిఏపి ,కాంప్లెక్స్ ఎరువులను ఈ పాస్ మిషన్ ద్వారా మాత్రమే రైతులకు అమ్మాలని లేకపోతే చట్టం ప్రకారం తీసుకునే చర్యలకు బాధ్యులు అవుతారని హెచ్చరించారు. ప్రతి దుకాణాదారుడు అన్ని రకాల అనుమతులు తప్పని సరిగా ఉండాలని లేనిచో లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో చండూరు మండల వ్యవసాయ అధికారి మల్లేశం , ఏఈఓ పవన్ , ఎరువుల దుకాణాదారులు పాల్గొన్నారు.

# నాడు తెలంగాణ కోసం ప్రాణ త్యాగానికి సిద్ధమైన నాగరాజు..! నేడు ఉద్యోగం కోసం పడిగాపులు..!!

### రాష్ట్రం సిద్ధించిన పాలకుల్లో లేని చలనం..ఆనాడే చనిపోతే బాగుండు అంటూ ఉద్యమకారుడి రోదన

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే మా నిధులు మాకు,మా నీళ్లు మాకు మా ఉద్యోగాలు దక్కుతాయని ఆశించిన యువతకు గత పన్నెండేళ్లలో మొండి చెయ్యి తప్ప ఆరాట పడ్డ విధంగా ఉద్యోగ, ఉపాధి దాదాపుగా శూన్యం అయిందని వాపోతున్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమం ఉధృతంగా కొనసాగుతున్న తరుణంలో యువత ఆవేశాలకు అంతుపొంతుండక పోయేది. ప్రత్యేక రాష్ట్రం సిద్ధిస్తే మా బతుకులు మారతాయని ఉద్యమంలో యువత చురుకుగా పాల్గొన్నారు. ఉడుకు రక్తం ప్రవహిస్తున్నట్లు ఆవేశాలు,ఆవేదనలు పెరిగిపోయాయి. పరాయి ప్రాంత పాలనలో తీవ్ర నష్టం చవి చూస్తున్నామని భావించారు. దీంతో రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో భాగం పంచుకున్నారు.యువత ఆవేశాలకు పోయి ఆత్మహత్యలకు పూనుకున్నారు.ప్రాణాలు పోగొట్టుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1200మందికి పైగా తెలంగాణ కోసం బలిదానం కాగా ఉమ్మడి నల్గొండ జిల్లాలోను పదుల సంఖ్యలో ఉద్యమకారులు బలయ్యారు.ఉమ్మడి నల్గొండ జిల్లాలోనే గరిడేపల్లి మండలం రాయనిగూడెం గ్రామానికి చెందిన పిడమర్తి నాగరాజు ఉద్యమ తీవ్రత సమయంలో డిగ్రీ చదువుతున్నాడు. ఉద్యమకారుల జేఏసీ లో చురుకుగా పాల్గొంటూ ఉద్యమ తీవ్రతను నాటి పాలకుల దృష్టికి తీసుకుపోయేలా చేసేవారు.అయిన కేంద్రంలో అధికారంలో పాలకపక్షంలో చలనం లేకపోవడంతో 2011ఆగస్టు 15న మిర్యాలగూడ రైల్వేస్టేషన్‌కు చేరుకుని హైదరాబాద్ నుండి గుంటూరు వైపు వెళ్తున్న రైలుకు ఎదురెళ్లి ఆత్మహత్య యత్నం చేసుబోయాడు. ఆ సమయంలో నాగరాజుకు రెండు కాళ్ళు చేయి పోగొట్టుకున్నాడు.పూర్తిగా వైకల్యం పొందిన నాగరాజు నాటి పాలకులు అనేక హామీలు ఇచ్చి అమలుపర్చ లేదు.కేవలం 10లక్షల ఎక్స్రేషియో ఇచ్చి ఉద్యోగం



వారం రోజుల్లో ఇస్తామని చెప్పి పంపించివేశారు. నాటి నుంచి కలవని ఉపముఖ్యమంత్రి ,మంత్రి లేదు కలవని ఎంఎల్‌ఏ, ఎంఎల్సీ లేదు. ఇలా 14ఏండ్లు గడిచిపోయాయని జీవితం మీద విరక్తి పుట్టిందని చనిపోవాలని ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రైలు ప్రమాద సమయంలో చనిపోయి ఉంటే బాగుండేదని రోధిస్తూ విలపించారు. ఇప్పటికైనా సీఎం, డిప్యూటీ సీఎం,మంత్రులు, ఎంఎల్‌ఏ, ఎంఎల్సీలు స్పందించి ఉద్యకారుడికి న్యాయం చేయాలని ఉద్యమకారులు కోరుతున్నారు.నాగరాజుకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి..తెలంగాణ ఉద్యమ సమయంలో రెండు కాళ్ళు, చేయి పోగొట్టుకొని పూర్తి వైకల్యం పొందిన పిడమర్తి నాగరాజుకు ప్రభుత్వం ఉద్యోగం ఇవ్వాలని ఉద్యమకారుల ఫోరం నాయకులు మాలోతు దశరథ్ నాయక్,బంటు వెంకటేశ్వర్లు, క్రాంతి కుమార్ నాయక్ లు కోరారు. తెలంగాణ కోసం ప్రాణ త్యాగానికి సిద్ధ పడ్డ ఉద్యకారుడినీ ఉద్యోగం ఇవ్వకుండా తిప్పుకోవడం సరైంది కాదన్నారు.



## ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదాం పరిశీలన

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు భద్రపరిచిన గోదామును జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ అఖిల పక్ష ప్రతినిధులతో కలిసి శుక్రవారం పరిశీలించారు.జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న గోదామును ఆయన అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్,ఆయా పార్టీల రాజకీయ ప్రతినిధులతో కలిసి వారి ఎదుట తెరిపించి గోదాములో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు,వీవీప్యాట్‌లను పరిశీలించడమే కాక వివరాలను అడిగి తెలుసుకున్నారు.ప్రతి మూడు నెలలకు ఒకసారి రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు భద్రపరిచే గోదాములో ఉన్న ఈవీఎంలు,వీవీప్యాట్‌లను పరిశీలించడంలో భాగంగా ఈ తనిఖీ చేసినట్లు ఎన్నికల విభాగం అధికారులు తెలిపారు.జిల్లా కలెక్టర్ వెంట జిల్లా రెవెన్యూ అధికారి దశరథ్ నాయక్,పార్టీల రాజకీయ ప్రతినిధులు,ఎన్నికల విభాగం పర్యవేక్షకులు కృష్ణమూర్తి తదితరులు ఉన్నారు.

## ట్రైనీ ఐఎఎస్‌లు పోచంపల్లి సందర్శన



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** ట్రైనీ ఐఏఎస్ క్షేత్ర పరిశీలనలో భాగంగా ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన పోచంపల్లి చేనేత పరిశ్రమను సందర్శించారు. శుక్రవారం 6గురు ట్రైనీ బృందం పోచంపల్లిలోని సహకార సంఘం టూరిజం పార్క్ చేనేత టై అండ్ డై అసోసియేషన్ చేనేత పట్టు వస్త్రాలు తయారు చేసే యూనిట్లు క్షేత్రస్థాయిలో మరమగ్గాల మీద కార్మికులు నేసే చీరల తయారీ వివిధ దశలను అడిగి తెలుసుకున్నారు. పట్టుదారం వడకటం చిటికి మీద డిజైన్ వేయటం రంగులందటం చీర నేయటం వంటి పద్ధతులను అడిగి తెలుసుకున్నారు. రంగురంగుల చేనేత అద్భుత వస్త్రాలను చూసి ట్రైనీ బృందం కళాకారుల నైపుణ్యాలను మెచ్చుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధిగాంచిన ఇక్కత్ చేనేత వస్త్రాల యొక్క ప్రాముఖ్యత మార్కెటింగ్ రంగ ప్రభావం వినియోగదారులు తాకిడి వంటి అంశాలను కార్మికుల జీవనోపాధి ప్రభుత్వం నుంచి అందుతున్న పథకాలు వంటి వాటిని క్షుణ్ణంగా అధికారుల నుంచి అడిగి తెలుసు కున్నారు. తహసీల్దారు శ్రీనివాస్ రెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ గుత్తా వెంకట్ రెడ్డి, ఇతర అధికారులు వారి వెంట ఉన్నారు.

## గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు

**ప్రజాపక్షం/దేవరకొండ;** గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్యం క్యాంపు అభినందనీయం అని దేవరకొండ మాజీ ఎంఎల్‌ఏ రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కొండభీమనపల్లి గ్రామంలో ముసుకుంట్ల వెంకట్‌రెడ్డి సౌజన్యంతో నిర్వహిస్తున్న ఉచిత మెగా కంటి వైద్య శిబిరంను ఆయన సందర్శించి కళ్లజోళ్లను అందజేశారు. ఈసందర్భంగా ఆయనమ మాట్లాడుతూ కంటి సంబంధిత సమస్యలతో బాధపడుతున్న ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. సమాజ సేవా దృక్పథంతో ఈ క్యాంపును ఏర్పాటు చేసిన వెంకట్‌రెడ్డికి ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం క్యాంపు నిర్వాహకులు మాజీ ఎంఎల్‌ఏ రవీంద్రకుమార్‌ను శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో వెంకట్ రెడ్డి, ఉప సర్పంచ్ సైదులు, కృష్ణ, బాలు,తిరుమల్, వెంకట్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# జీవకోటి మనగడకు జీవనాధారం మొక్కలే



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** జీవకోటి మనగడకు జీవనాధారం మొక్కలేనని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మిట్టపల్లి వెంకటేష్ అన్నారు. శుక్రవారం విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ శ్రీనివాస చారి, ఏఈ టౌన్ టు రవీందర్ రెడ్డి, విద్యుత్ బిసి జేఏసీ నాయకులు మారం శ్రీనివాస్ కలిసి మొక్కలు నాటారు.





**ప్రజాపక్షం/నందికొండ:** పర్యావరణ పరిరక్షణ అనేది ప్రతి పౌరుడి నైతిక బాధ్యత అని నాగార్జునసాగర్ అటవీ డివిజన్ అధికారి సంగీత అన్నారు. ఈకార్యక్రమంలో నిమ్మా నాయక్ తండ సర్పంచ్ బాబు నాయక్,సెక్షన్ ఆఫీసర్ రమేష్‌తో పాటు అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

నందికొండ మున్సిపల్ కార్యాలయంలో వనమహోత్సవం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని నందికొండ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో శుక్రవారం వనమహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ పార్కులో చైర్‌పర్సన్ స్వర్ణ మానస సుమన్,కమిషనర్ సైదులు,ప్రజాప్రతినిధులు,అధికారులు కలిసి మొక్కలు నాటారు.



**ప్రజాపక్షం/దేవరకొండ;** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం దేవరకొండ మున్సిపాలిటి ఆధ్వర్యంలో దేవరకొండ సివిల్ కోర్టు ఆవరణలో వనమహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో సినియర్ సివిల్ జడ్జి కమ్ మండల న్యాయసేవా సంస్థ చైర్మన్ కే. అనిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కె.వి.ఎస్. హరీష్‌బాబు, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి స్నేహ, మునిసిపల్ కమిషనర్ రామ్‌దుర్గారెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఉమామహేశ్వర్ మొక్కలు నాటారు.



**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి:** ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీ), జిల్లా అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని నార్కట్‌పల్లి గ్రామ పంచాయతీలో సర్పంచ్ జేర్రిపోతుల భరత్ కుమార్ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. ఈ సమావేశంలో ఉప సర్పంచ్ సామ శిరీష,పాలకమండలి సభ్యులు వడ్డేగోని రామలింగం,పర్రేపాటి సైదులు, ఆమనగంటి ఆయిలయ్య, మంద ఉమా, బకరం జనార్ధన్,జిల్లా మహేష్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/చండూరు:** పర్యావరణ పరిరక్షణ సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకుంటే సమాజం మనుగడకు ఎంతో ఉపయోగ పడుతుందని చండూరు మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు.



మున్సిపాలిటీ లోని నేతాజీ పార్కులో మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసులు , కమిషనర్ మల్లేశం ,కౌన్సిలర్లతో కలిసి మొక్కలను నాటారు.





**ప్రజాపక్షం/నకిరేకల్:** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని,ప్రకృతిని కాపాడితేనే భావితరాలకు ఆరోగ్యకరమైన జీవన వాతావరణం అందుతుందని మండల న్యాయ సేవల కమిటీ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి కుమారి మంజుల సూర్యావర్ అన్నారు.శుక్రవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని నకిరేకల్‌లో జనవిజ్ఞాన వేదిక తెలంగాణ,మండల న్యాయ సేవల కమిటీ, పర్యావరణ పరిరక్షణ వేదిక,మున్సిపాలిటీ సంయుక్త ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలోజూనియర్ సివిల్ జడ్జి ముద్దసాని నీలిమ,బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పూజర్ల శంభయ్య, సీనియర్ న్యాయవాది బి.ప్రకాశ్‌రావు,జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యుడు కనుకుంట్ల విద్యాసాగర్,న్యాయవాదులు అక్కినేపల్లి వీరస్వామి పాల్గొన్నారు.

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం నకిరేకల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తాటికల్ లయన్స్ వృద్ధాశ్రమం ఆవరణలో మొక్కలు నాటారు. ఈకార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు రేపాల సతీష్,ట్రస్ట్ చైర్మన్ ఎన్.రామ్మోహన్‌రావు,ఎర్ర శంభులింగారెడ్డి,ఎల్లపు రెడ్డి యాదగిరిరెడ్డి పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/హాలియా:** పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు విధిగా ఒక మొక్క నాటి దానిని సంరక్షించాల్సిన బాధ్యత తీసుకోవాలని మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి అన్నారు.జూన్ 5వ తేదీ పర్యావరణ పరిరక్షణ దినోత్సవ సందర్భంగా శుక్రవారం హాలియాలోని ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డి,వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్,కౌన్సిలర్ చెరుపల్లి ముత్యాలు,మజాహర్ మోహినుద్దీన్ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** ఏక్ పేడ్ మా కే నామ్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతను తీసుకోవాలని బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూక్య నరేష్ నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో గుగులోతు శ్రీకాంత్, బానోతు బుచ్చా నాయక్, బానోతు శ్రీను నాయక్ పరమేష్ నాయక్ లింగం నాయక్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/నడిగూడెం:** పర్యావరణాన్ని కాపాడే బాధ్యత ప్రజలందరిపై ఉందని నడిగూడెం సర్పంచ్ దున్న శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామంలో



అమృతసరోవర్ ట్యాంక్ బండ్ చౌదరి చెరువు వద్ద ఎంపిడివో మల్సూర్‌నాయక్‌తో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎపీవో శ్రీనివాసరావు, ఈసి శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ, ఉపాధిహామీ కూలీలు పాల్గొన్నారు.





**ప్రజాపక్షం/కోదాడ:** పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోదాడ మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నంబాబు పిలుపునిచ్చారు. శుక్రవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ప్రధాన రహదారిపై డివైడర్ల మధ్య ఉన్న మొక్కలను కాపాడుకునేందుకు మున్సిపల్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ రమా దేవి, వైస్ చైర్మన్ మల్లీశ్వరి, కౌన్సిలర్లు, సిబ్బందితో కలిసి స్వయంగా చెట్లకు పాదులు చేసి, ఎరువులు వేసి నీళ్లు పోశారు.

**ప్రజాపక్షం/కోదాడ:** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని కోదాడ కోర్టు ఆవరణలో శుక్రవారం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ స ందర్భంగా కోదాడ సబ్ జడ్జి కె.సురేష్ న్యాయమూర్తులు, న్యాయవాదులతో కలిసి కోర్టు ప్రాంగణంలో వివిధ రకాల మొక్కలను నాటి వాటికి నీళ్లు పోశారు. ప్రిన్సిపల్ జూని యర్ సివిల్ జడ్జి కె.భవ్య, ఫస్ట్ ఎడిఎం జడ్జి మహ మ్మద్ ఉమర్, సెకండ్ ఎడిఎం జడ్జి జాకీయా సుల్తానా పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/మునగాల:** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని సర్పంచ్ సత్యనారాయణ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నర్సింహపురం గ్రామంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా తన నివాసంలో సర్పంచ్ పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటారు.



**ప్రజాపక్షం/నేరేడుచర్ల :** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని మున్సిపల్ వైస్ చైర్మన్ నూకల సందీప్ రెడ్డి అన్నారు. శుక్రవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నేరేడుచర్ల మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సిహెచ్ నాగరాజు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/అనంతగిరి :** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కత్రం ఆరోగ్య సేవ ఆధ్వర్యంలో అనంతగిరి మండలం గోల్‌తండ గ్రామంలో పర్యావరణంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా



పాఠశాల ఆవరణలో చిన్నారులతో మొక్కలు నాటించి గ్రామస్తులకు మొక్కలు పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో వైద్య శిభిరం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో గోల్‌తండ సర్పంచ్ బోడ నంద, గ్రామ కార్యదర్శి స్వాతి, కత్రం చారిటబుల్ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ :** చెట్లు జీవకోటికి ప్రాణాధారమని సీనియర్ సివిల్ జడ్జి నక్కా శ్యాంసుందర్, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి కాసరగడ్డ దీప, అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీన్‌లు అన్నారు. శుక్రవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా న్యాయమూర్తులు కోర్టు ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి రమణారెడ్డి, ఉపాధ్యక్షులు జక్కుల వీరయ్య, న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్ :** పచ్చని గ్రామమే ప్రగతికి పునాది అని సర్పంచ్ బీరవోలు వెంకట కృష్ణారెడ్డి అన్నారు. స్వచ్ఛ గావ్ సురక్షిత్ జలవాయు ప్రచారం కార్యక్రమంలో భాగంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం మండలంలోని సోలిపేట గ్రామంలో నిర్వహించిన ప్రత్యేక గ్రామసభలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బొడ్డు రజిత, నర్ర పరమేష్, పోలెపాక సుజాత, పావురాల నిర్మల, గొట్టిపర్తి స్రవంతి, కార్యదర్శి చైతన్య పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/రామన్నపేట :** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం రోజున మండల లీగల్ సర్వీసెస్ కమిటీ, రామన్నపేట ఆధ్వర్యంలో సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణంలో మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా జి.సబిత, సీనియర్ సివిల్ జడ్జి కమ్‌ఛైర్మన్,మండల లీగల్ సర్వీసెస్ కమిటీ, రామన్నపేట వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతిపౌరుని బాధ్యత అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఎస్.శిరీష,ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి,వి. రత్నకుమారి,అదనపు జూనియర్ సివిల్ జడ్జి,డి. సత్తయ్య,సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్,అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ సుక్క శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు.




తుంగతుర్తి



పెన్‌పహాడ్